వేములవాడ రాజన్న సన్నిధిలో కోడెమొక్కు చెల్లిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నేత మనోహర్‌రెడ్డి, నాయకులు

గంభీరావుపేట: మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

వేములవాడ: పట్టణంలో చల్మెడ లక్ష్మీనరసింహారావుకు కేక్ తినిపిస్తున్న ఏనుగు మనోహర్‌రెడ్డి

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హ్యాపీ బర్త్‌డే రామన్న

- జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు
- జననేతకు శుభాకాంక్షల వెల్లువ
- 'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా పలువురికి సాయం
- యువకుల రక్తదానం.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- కేక్ కట్‌చేసి.. స్వీట్లు పంచి పార్టీ శ్రేణుల సంబురాలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకొన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన రామన్న.. నిండునూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెమొక్కు చెల్లించుకున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పలువురికి సాయం చేశారు. కేటీఆర్‌పై అభిమానంతో యువకులు రక్తదానం చేశారు. తర్వాత కేక్ కట్ చేసి.. స్వీట్లు పంచిపెట్టి సంబురాలు చేసుకున్నారు. ప్రతి నిత్యం రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే జన నేత భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.

సిరిసిల్ల టౌన్, జూలై 24: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో నాయకులు కేక్ కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా దవాఖానలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. తెలంగాణ భవన్‌లో 48మంది కార్యకర్తలు రక్తదానం చేయగా, నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, బీఆర్ఎస్ జిల్లా, పట్టణాధ్యక్షులు తోట ఆగయ్య, జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అభినందించారు. వేడుకల్లో సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ పాల్గొన్నారు. అలాగే ఇటీవల నేత కార్మికులు కుడిక్యాల నాగరాజు, తడుక శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోగా, వారి కుటుంబ సభ్యులు కుడిక్యాల లావణ్య, తడుక లావణ్యకు ₹25వేల చొప్పున ఆర్థిక సాయాన్ని హైదరాబాద్‌కు చెందిన ఎన్ అనురాగ్‌రెడ్డి సహకారంతో అందించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి బర్త్‌డే విషెస్ చెప్పారు.

సిరిసిల్ల టౌన్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణికి తినిపిస్తున్న జిల్లా తోట ఆగయ్య, పక్కన నాయకులు

వేములవాడ, జూలై 24: రాజన్న ఆలయంలో పార్టీ శ్రేణులు కోడె మొక్కు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చల్మెడ నివాసంలో భారీ కేక్‌ను నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆధ్వర్యంలో కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. వేడుకల్లో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, న్యాలకొండ రాఘవరెడ్డి, పొలాస నరేందర్, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి, మాజీ ఎంపీపీ చంద్రయ్యాగౌడ్, మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, నాయకులు కొండ కనకయ్య, కొండ నర్సయ్య, నరేశ్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, మహేశ్, మహేందర్, వెంకటేశ్, రాము, జమున, ఉన్నారు.

ముస్తాబాద్, జూలై 24: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా పోతుగల్‌లో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్ గ్రామంలోని పేదలకు చొక్కాలు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో పలువురు నాయకులు రక్తదానం చేశారు. వేడుకల్లో పార్టీ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నాయకులు సర్వర్‌పాషా, గూడూరి భరత్, కొమ్ము బాలయ్య, నర్సింహారెడ్డి, గాండ్ల సుమతి, కుర్ర సావిత్రి, శీలం జానాబాయి, పోతుగల్ గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక బాల్‌నర్స్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, పారిపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా సేవాలాల్‌తండాకు చెం దిన డాక్టర్ చందర్ గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు ₹10 వేల విలువైన ప్లేట్స్, నోట్‌బుక్స్, విద్యాసామగ్రిని అందించారు.

వీర్నపల్లి, జూలై 24: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల దేవరాజు, గ్రామాధ్యక్షుడు నాగరాజు, నేతలు భాస్కర్, రవి, శ్రీరాంనాయక్, చాంద్‌పాషా, దేవరాజు, సంతోష్, రఫీ, లింబాద్రి, తిరుపతి ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, జూలై 24: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు. మండేపల్లి శివారులోని వయోవృద్ధాశ్రమంలో భారీ కేక్ కట్ చేసి.. వృద్ధులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. జిల్లెల్లలోని అంబేద్కర్ చౌరస్తా, చీర్లవంచలో వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ ఎంపీపీ పడిగెల మానస, పీఏసీఎస్ చైర్మన్లు బండి దేవదాస్‌గౌడ్, కోడూరి భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు జక్కుల నాగరాజు యాదవ్, నాయకులు సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, పూసపల్లి సరస్వతి, మాట్ల మధు, వలకొండ వేణుగోపాలరావు, కోడి అంతయ్య, పబ్బతి విజయేందర్‌రెడ్డి, ఉమ్మారెడ్డి సత్యనారాయణరెడ్డి, జక్కుల నాగరాజుయాదవ్, కూర శంకర్‌రెడ్డి, పడిగెల రాజు, క్యారం జగత్, జక్కుల రవీందర్, దుర్గాప్రసాద్, శివజ్యోతి, కొత్త సంతోష్, రషీద్, రమేశ్, ఫారుఖ్, వేముల శ్రీనివాస్, రామాగౌడ్, బండి జగన్, బియ్యాల కొండల్‌రావు, ముత్యంరెడ్డి, భిక్షపతి, అనిల్, భానుమూర్తి, మదన్, సద్ద రోజా ఉన్నారు. అలాగే సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరులో వేడుకలు నిర్వహించగా, పీఏసీఎస్ చైర్మన్ జీల కిషన్‌యాదవ్, కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ, నాయకులు వెంకటరమణరావు, షేక్‌అలీ, దేవయ్య, నారాయణగౌడ్,బాలరాజుగౌడ్ పాల్గొన్నారు.

రుద్రంగి, జూలై 24: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి ఆధ్వర్యంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, మాజీ ఎంపీపీ గంగం స్వరూపారాణి, మాజీ వైస్‌ఎంపీపీ పీసరి భూమయ్య, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి రామన్నకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఏఎంసీ మాజీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, నాయకులు జమీలాబేగం, గంగం మహేశ్, చెప్యాల గణేశ్, సుందర్‌నాయక్, ఉప్పులూటి గణేశ్, పూదరి శ్రీనివాస్, నరేశ్, బాబా, మనీశ్, తదితరులు ఉన్నారు.

ఇల్లంతకుంట, జూలై 24: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వేడుకల్లో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, జూలై 24: మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు పూజలు చేశారు. తర్వాత మాజీ జడ్పీటీసీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని డే కేర్ సెంటర్‌లో గిఫ్ట్ ఏ స్మైల్ కింద పలువురికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పిల్లి రేణుక, నాయకులు అందె సుభాష్, ఎడ్ల సందీప్, అజ్మీరా తిరుపతినాయక్, భూక్యా శంకర్‌నాయక్, సింగారం దేవరాజు, అఫ్సరున్నీసా, ఎన్గందుల అనసూయ, ఎడ్ల లక్ష్మణ్, నమిలికొండ శ్రీనివాస్, పరశురాములు ఉన్నారు.

చందుర్తి, జూలై 24: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య ఆధ్వర్యంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బర్త్ డే వేడుకలు నిర్వహించారు. ఇక్కడ పీఏసీఎస్ చైర్మన్లు జలగం కిషన్‌రావు, తిప్పని శ్రీనివాస్, నాయకులు ఏనుగుల శ్రీనివాస్, ఈర్లపల్లి రాజు, భూక్యా గబ్బర్‌సింగ్, పెగ్గర్ల రమేశ్‌రావు, లింగంపల్లి కరుణాకర్, బత్తుల కమలాకర్, బైరగోని రమేశ్ ఉన్నారు.

కోనరావుపేట, జూలై 24: మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవరణలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సింగిల్ విండో చైర్మన్ నర్సయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు గంగసాని రమణారెడ్డి, రత్నాకర్‌రెడ్డి, శ్రీనివాస్, శివతేజరావు పాల్గొన్నారు.

డైనమిక్ లీడర్ కేటీఆర్: కొండూరి

గంభీరావుపేట, జూలై 24: పదేళ్లుగా యువతకు ఆదర్శంగా నిలుస్తున్న యంగ్ డైనామిక్ లీడర్ కేటీఆర్.. నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆకాంక్షించారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేటీఆర్ జన్మదిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం పటాకులు కాల్చి, పార్టీ శ్రేణులకు స్వీట్లు పంచిపెట్టారు. గోరంటాల సాయిబాబా ఆలయం, గజసింగవరం హనుమాన్ ఆలయాల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో నాయకులు సైతం ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, గంద్యాడపు రాజు, వెంకటియాదవ్, హన్మంతరెడ్డి, రామాంజగౌడ్, మోతె రాజిరెడ్డి, సురేశ్, మల్లేశం, భూషణం, రాజేందర్, బాల్‌రెడ్డి, రాజం, బాబు, శ్రీమతి, సత్తవ్వ, స్వామి ఉన్నారు.

కోనరావుపేట: కేక్ కట్ చేస్తున్న నాయకులు

రుద్రంగి: వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు

చందుర్తి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వీర్నపల్లి: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నేతలు

ఇల్లంతకుంట: మండల కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, నేతలు

ఎల్లారెడ్డిపేట: డే కేర్ సెంటర్‌లో దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు

ముస్తాబాద్: పోతుగల్‌లో పేదలకు షర్టులు పంపిణీ చేస్తున్న రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

తెలంగాణపై వివక్ష ఎందుకు?: కొండూరి

గంభీరావుపేట, జూలై 24: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు ప్రాధాన్యత ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నదని నాఫ్స్‌కాబ్ మాజీ చైర్మన్, కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొండూరి మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర పేరు లేకపోవడం సిగ్గుచేటుగా ఉందన్నారు. చెరో ఎనిమిది మంది బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలుంటే ప్రత్యేకంగా బడ్జెట్‌లో సాధించింది ఏమున్నదని ఎద్దేవా చేశారు. పార్లమెంట్‌లో గులాబీ జెండా ఎంపీలు ఉంటేనే రాష్ట్రానికి నిధులు వస్తాయన్నారు. గతంలో ఎంపీ వినోద్‌కుమార్ పార్లమెంట్‌లో ఈ ప్రాంత సమస్యలపై గళమెత్తి కేంద్రం నుంచి ఎన్నో ప్రత్యేక నిధులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. సమావేశంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రామాంజగౌడ్, నాయకులు రాజిరెడ్డి, లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, దయాకర్‌రావు ఉన్నారు.

ప్రజలను మోసం చేసి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది:సుంకె

పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె

బోయినపల్లి, జూలై 24: అరచేతిలో వైకుంఠం చూపించి.. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుంకె మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రుణమాఫీకి సరైన మార్గదర్శకాలు లేవని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ఎవరూ సంతోషంగా లేరని, మళ్లీ కేసీఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు కే కొండయ్య, ప్రధాన కార్యదర్శి జీ శంకర్, నాయకులు సత్యనారాయణరెడ్డి, నాగయ్య, అంజన్‌రావు, మల్లారెడ్డి, స్వామి, రాజు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ప్రయాణికుల రక్షణే ఆర్టీసీ లక్ష్యం

వేములవాడ రూరల్, జూలై 24: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ లక్ష్యమని వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం డిపోలో టీజీఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించారు. ఇక్కడ ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

కలెక్టరేట్ జూలై 24: జిల్లా కేంద్రంలోని టీజీఆర్టీసీ డిపోలో బుధవారం డీఎం ప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో ప్రమాద రహిత వారోత్సవాలు నిర్వహించారు. ప్రమాదాల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్ఐ రమేశ్ డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఇక్కడ ఆఫీస్ సుపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్‌చార్జి మౌళి, గ్యారేజ్ ఇన్‌చార్జి నర్సయ్య,సెక్యూరిటీ హెడ్‌గార్డు రాజేందర్ రెడ్డి, సేఫ్టీ వార్డెన్ రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

గంజాయి కేసులో ముగ్గురి రిమాండ్

సిరిసిల్ల రూరల్, జూలై 24: గంజాయి కేసుల్లో ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి పేర్కొన్నారు. బుధవారం సిరిసిల్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన అంతటి వేణు, ముస్కానిపేటకు చెందిన జక్కనపల్లి వివేక్ తంగళ్లపల్లికి చెందిన కాంత్రి వద్ద గంజాయి కొని సేవించేవారు. వీరు సేవించగా, మిగిలినది తంగళ్లపల్లిలో విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకుని, వారి వద్ద నుంచి 200 గ్రాములు స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా, క్రాంతి వద్ద కొనుగోలు చేశామని చెప్పడంతో అతడి ఇంట్లో తనిఖీలు చేయగా, గంజాయి మొక్కను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. గంజాయి సంబంధించిన సమాచారాన్ని డయల్ 100కి గానీ, టాస్క్‌ఫోర్స్ సీఐ (8712656392) గానీ కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

అమ్మ ఉరేసుకుంటున్నది

- చిన్నారుల కళ్ల ముందే తల్లి ఘాతుకం

రేఖ(ఫైల్)

ముస్తాబాద్, జూలై 24: తమ కండ్లముందే చీరతో తల్లి ఉరేసుకుంటుడగా.. ఆ ఇద్దరు చిన్నారులు భయపడ్డారు. వెంటనే నానమ్మకు ఈ విషయం చెప్పగా.. ఆమె వచ్చేసరికి తల్లి తనువు చాలించిన మానవీయ ఘటన వెంకట్రావుపల్లిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకట్రావుపల్లికి చెందిన ఎన్గంటి రేఖ(25)కు అంజయ్యతో ఆరున్నరేండ్ల క్రితం వివాహమైంది. వీరికి సాత్విక్(5), హరిక(5) పిల్లలు ఉన్నారు. కొన్ని రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి సైతం గొడవ జరుగడంతో రేఖ మనస్తాపానికి గురైంది. బుధవారం ఇద్దరు పిల్లలతో కలిసి వారి పాత ఇంటికెళ్లింది. ఉరేసుకునే ప్రయత్నంలో చీర కొంగును మెడకు చుట్టుకుంటున్న తీరును చూసిన చిన్నారులు వెంటనే తమ నానమ్మ కళవ్వకు అమ్మ ఉరేసుకుంటుందని చెప్పారు. అక్కడ నుంచి ఆమె ఘటనా స్థలానికి చేరుకుని చీర కొంగును కత్తిరించగా, అప్పటికే రేఖ మృతి చెందింది. రేఖ తల్లి శాంతవ్వ ఫిర్యాదు మేరకు అంజయ్యపై కేసు నమోదు చేశామని ఎస్ఐ గణేశ్ తెలిపారు.

₹ 1.66కోట్లకు ప్రైవేట్ విద్యాసంస్థ నిర్వాహకుడి ఐపీ

తెలంగాణ చౌక్, జూలై 24: వేములవాడలో కొద్ది సంవత్సరాలుగా ఓ ప్రైవేట్ విద్యాసంస్థలు నడుపుతున్న యజమాని ₹ 1.66కోట్లకు ఐపీ దాఖలు చేసిన నోటీసులు బుధవారం బాధితులకు అందాయి. పట్టణంలో రెండు విద్యాలయాలు నడుపుతున్న సదురు వ్యక్తి స్నేహితులు, ఇతరుల దగ్గర దాదాపు రూ.3కోట్లకు పైగా అప్పులు చేసినట్టు తెలిసింది. అప్పులు తీర్చే పరిస్థితి లేకపోవడంతో 22మందికి ₹2.25లక్షల నుంచి మొదలుకొని ₹ 35లక్షల వరకు మొత్తంగా ₹1.66కోట్లు అప్పులు చూపుతూ ఐపీ నోటీసులు దాఖలు చేశాడు. పెద్ద మొత్తంలో అప్పులు తీసుకొని నోటీసులు జారీ చేయడం వేములవాడ పట్టణంలో చర్చనీయంశంగా మారింది.

టీచర్లను మా స్కూల్‌కే పంపించండి

సిరిసిల్ల రూరల్, జూలై 24: బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను తిరిగి మా పాఠశాలకు పంపించాలంటూ తంగళ్లపల్లి మండలం కస్బెకట్కూర్ గ్రామస్తులు డీఈవో రమేశ్‌కుమార్‌కు బుధవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏడో తరగతి వరకు ఉండగా, ఆరుగురు టీచర్లకు ఒకరు ఏడాదిన్నరగా సెలవులో ఉన్నారని, ఇద్దరు ఇటీవల బదిలీపై వెళ్లగా ప్రస్తుతం ముగ్గురే ఉండడంతో విద్యార్థులు నష్టపోతున్నారని వాపోయారు. వెంటనే బదిలీపై వెళ్లిన టీచర్లను తిరిగి మా పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ మాజీ సర్పంచులు వేణుగోపాల్‌రావు, పొన్నం లక్ష్మణ్, విద్యార్థుల తల్లితండ్రులు ఉన్నారు.

రక్తహీనత నిర్ధారణ పరీక్షలు

వేములవాడ, జూలై 24: పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బుధవారం విద్యార్థినులకు ఆర్‌బీఎస్‌కే వైద్యులు లహరిక, పావని రక్తహీనత నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఎనీమియా ముక్తభారత్‌లో భాగంగా చిన్నారుల్లో రక్తహీనత, ఇతర సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందించినట్టు వారు తెలిపారు.

తెల్లవారుజామున యాక్సిడెంట్

- క్షతగాత్రులను దవాఖానకు తరలించి మానవత్వం చాటుకున్న సీఐ

వేములవాడ, జూలై 24: పట్టణ పరిధిలోని అమరవీరుల స్తూపం వద్ద బుధవారం తెల్లవారుజామున సుమారు 3గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం జరుగడంతో ఇద్దరు గాయపడ్డారు. రాత్రి గస్తీ విధుల్లో భాగంగా అటు వైపు వెళ్తున్న సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి వారిని తన వాహనంలోనే వేములవాడ ఏరియా దవాఖానకు తరలించి వైద్య సేవలందించారు. క్షతగాత్రులను సరైన సమయంలో దవాఖానకు తీసుకెళ్లి మానవత్వం చాటుకున్న సీఐకి పలువురు అభినందనలు తెలిపారు.

'డబుల్' ఇండ్లు పూర్తి చేయాలి

రాజన్న సిరిసిల్ల, జూలై 24 (నమస్తే తెలంగాణ): జిల్లాలో చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్ని ఇండ్లు నిర్మిస్తున్నారు? ఎంత వరకు పూర్తయ్యాయని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, ఈఈ భూమేశ్, ఆర్అండ్‌బీ డీఈ నాగరాజు పాల్గొన్నారు.

మమ్మల్ని రెగ్యులర్ చేయండి

వేములవాడ, జూలై24: మున్సిపల్‌లో చాలా ఏండ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్న మమ్మల్ని రెగ్యులర్ చేయాలంటూ ఏఐటీయూసీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కార్యాలయం ఎదుట ఒప్పంద కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ, ఆరు నెలల పెండింగ్ వేతనాన్ని వెంటనే చెల్లించాలని, కార్మికులకు నెలకు రూ.26వేల వేతనం, ప్రమాదవశాత్తు చనిపోతే రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కరువు భత్యం విడుదల చేయాలని, అదనంగా సిబ్బందిని నియమించాలని కమిషనర్ అన్వేశ్‌కు వినతి పత్రం అందజేశారు.

మూడో రోజుకు చేరిన దీక్షలు

- నేడు సిరిసిల్ల బంద్‌కు పిలుపు

రాజన్న సిరిసిల్ల, జూలై 24 (నమస్తే తెలంగాణ): వస్త్ర పరిశ్రమపై ప్రభుత్వ కక్షసాధింపు చర్యలను ఎండగడుతూ నేతన్నలు చేపట్టిన రిలేదీక్షలు బుధవారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంతో సిరిసిల్ల పవర్‌లూం అనుబంధ పరిశ్రమల ఐక్యవేదికలు గురువారం సిరిసిల్ల బంద్‌కు పిలుపునిచ్చాయి. కాగా, అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన దీక్షలకు బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ, సీపీఎం, సీఐటీయూ కార్మిక సంఘాలన్నీ సంపూర్ణ మద్దతు తెలిపాయి. సమస్యలు పరిష్కరించాలని సిరిసిల్ల పవర్‌లూం అనుబంధ సంఘాల ఐక్యవేదిక జేఏసీ ఆధ్వర్యంలో పలుమార్లు మంత్రులు, ఎమ్మెల్యేలకు కలిసి మొరపెట్టుకున్న స్పందించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రిలేదీక్షల్లో సీఐటీయూ జిల్లా కారదర్శి కోడం రమణ, సిరిమల్ల సత్యం, ఎనగందుల లింగేశ్, స్వర్గం మల్లేశం, బీమనాతిని ఆంజనేయులు, మేర్గు సత్యనారాయణ, ఇమ్మిడిశెట్టి దత్తాద్రి, పాతూరి సత్యనారాయణ, మేర్గు ప్రభాకర్ పాల్గొన్నారు.



కార్మికులకు ఉపాధి కల్పించాలని రిలేదీక్ష చేస్తున్న ఆసాములు, కార్మికులు, యజమానులు

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హరీశ్

గంభీరావుపేట, జూలై 24: నేషనల్ హూమన్ రైట్స్ ఉమెన్ చైల్డ్ డెవలప్‌మెంట్ కమిషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లుపల్లికి చెందిన గడ్డి హరీశ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ అఖిల్‌మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వేములవాడ రూరల్, జూలై 24: అచ్చన్నపల్లికి చెందిన విజయ్ మస్కట్‌లో ఆత్మహత్య చేసుకోగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. నమిలిగుండుపల్లికి చెందిన సీనియర్ నేత చెరుకు రవీం దర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. రుద్రవరంలో రాజేశ్వర్ మృతిచెందగా, వారి కుటుంబాన్ని సీనియర్ నేత ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు.

రాజీవ్‌నగర్‌లో పోచమ్మ బోనాలు

సిరిసిల్ల రూరల్, జూలై 24: రాజీవ్‌నగర్‌లో కౌన్సిలర్ బుర్ర లక్ష్మి-శంకరయ్యగౌడ్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు తీశారు. ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, నేతన్నలకు చేతి నిండా పని ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

ఊరేగింపుగా ఆలయానికి వెళ్తున్న రాజీవ్‌నగర్‌వాసులు

పోలీస్ సైరన్ వాడుతున్న వ్యక్తిపై కేసు

రుద్రంగి, జూలై 24: మండల కేంద్రంలో పోలీసుల వలే పోలీస్ సైరన్ వేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు న్న డజర్ ట్రాక్టర్‌ను పట్టుకొని డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. హెడ్ కానిస్టేబుల్ బాబురెడ్డి పెట్రోలింగ్ చేస్తుండగా, జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం అంబారిపేటకు చెందిన లావుడ్య దినేశ్ డజర్ ట్రాక్టర్‌ను నడుపుతూ పోలీస్ సైరన్ వేసుకుంటూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాడు. అక్రమంగా పోలీ స్ సైరన్ వాడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ దినేశ్, యజమాని కున్సోత్ అంగూర్, పోలీస్ సైర న్ విక్రేత సాయి శ్రీ కార్ డెకార్ షాపు యజమాని శ్రీధర్‌రావుపై కేసు నమోదు చేసి వాహనం సీజ్ చేసినట్లు తెలిపారు.

చందుర్తి ఆర్ఐ బదిలీ

చందుర్తి, జూలై23: ఆర్ఐ రవి బదిలీపై కరీంనగర్ జిల్లాకు వెళ్లగా, బుధవారం కార్యాలయంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ బదిలీపై వెళ్తున్న ఆర్ఐ రవికి శాలువా కప్పి సన్మానించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★ ప్రముఖ 2 వీలర్ ఫైనాన్స్ సంస్థ పద్మ పూజిత ఫైనాన్స్ & వీల్స్ మార్ట్ కరీంనగర్‌లో పని చేయుటకు ఇంటర్/ITI/డిప్లొమా/డిగ్రీ చదువుకున్న యువకులకు ఉద్యోగాలు. జీతం: (13 వేలు-16 వేలు వరకు), పెర్ఫార్మెన్స్, ఇన్సెంటివ్స్, నాన్-లోకల్స్ కోసం వసతి, బోనస్, మెడికల్ ఇన్సూరెన్స్ కలదు. 1) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-(M), 2) సేల్స్ కౌంటర్ క్యాషియర్-(M), 3) కలెక్షన్ లైన్ ఎగ్జిక్యూటివ్స్-(M), 4) కలెక్షన్ లైన్ కో-ఆర్డినేషన్ ఎగ్జిక్యూటివ్-(M). 2 వీలర్ షోరూమ్ లేదా ఆటో ఫైనాన్స్ ఫీల్డ్‌లో Exp. ఉన్న అభ్యర్థులకు అవకాశం కలదు. వయస్సు: 20-35 సం||ల వారు. ఇంటర్వ్యూ తేది: 26 జూలై, 2024. అడ్రస్: వీల్స్ మార్ట్, D.No. 8-7-336/A, RK ధమాకా సేల్ ప్రక్కన, ICICI బ్యాంక్ దగ్గర, కోతిరాంపూర్ నుండి కమాన్ రోడ్, కోతిరాంపూర్, కరీంనగర్, సంప్రదించండి: 8977939475 / 9154271244.

NT-325771

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 91827 77571

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ ఇల్లెందుల సత్యం, S/o నర్సయ్య R/o. భగవంతరావునగర్ వేములవాడ పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నెంబర్: 20/1, దీని యొక్క విస్తీర్ణం:144.83 చ.గజాలు , దీని యొక్క సర్వేనెం. 143/A, కోనైపల్లి గ్రామం వేములవాడ పట్టణం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణ విషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజ్యములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 24-07-2024 స్థలము: సిరిసిల్ల.

ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్ న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి., సిద్ధర్థనగర్, సిరిసిల్ల, జి|| రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నాక్లయింటు అయిన మహ్మద్ ఇఫ్తకర్ హుస్సేన్ S/o. ముంతజ్ హుస్సేన్ నివాసము ఇ.నెం. 5-2-58/1, సుభాష్‌నగర్, వేములవాడ పట్టణం, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన వారు వారి యొక్క పెద్దమ్మ గారు అయిన అమినాబి చనిపోయినారు. మరియు అమినాబి భర్త యగు ముస్తాక్ అహ్మద్ S/o. షేక్ అహ్మద్ వీరు వేములవాడ పట్టణంకు చెందినవారు. నాక్లయింట్ పెద్ద నాన్న గారు అయిన ముస్తాక్ అహ్మద్ S/o. షేక్ అహ్మద్ వారికి ఎటువంటి సంతాన కలగలేదు. ముస్తాక్ అహ్మద్ గారి పేరు పై కూలిపోయిన ఇల్లు నెం. 5-2-94/1, గల ఖాళీ ప్రదేశముల విస్తీర్ణము మొత్తం 184 చ.గజాలు సర్వేనెం. 1349 లో గలది. ఈ యొక్క ఇల్లు ఖాళీ ప్రదేశము, సుభాష్‌నగర్, వేములవాడ మున్సిపాలిటి (ఓల్డు గ్రామ పంచాయితి) లోని హద్దులు: తూర్పు: భానుమియ ఇల్లు మరియు ఖాళీ ప్రదేశము, పడమర: రోడ్డు, ఉత్తరము: అబ్దుల్ ఖుద్దుస్ ఇల్లు, దక్షిణం: మహ్మద్ జలీల్ ఇల్లు కలదు. పైన పేర్కొన్న కూలిపోయిన ఇల్లు యొక్క ఖాళీ ప్రదేశమునకు నాయొక్క క్లయింటు అయిన మహ్మద్ ఇఫ్తకర్ హుస్సేన్ గారు వారసులు అవుతారు. కావున కొంతమంది వ్యక్తులు ఫేక్ డాక్యుమెంట్లు, కాగితాలు సృష్టించి కూలిపోయిన ఇల్లు యొక్క ఖాళీ ప్రదేశమును ఇతరులకు విక్రయించే ప్రయత్నంలో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసినారు. ప్రజానికానికి, ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, పైన తెలిపిన కూలిపోయిన ఇల్లు యొక్క ఖాళీ ప్రదేశము, పైన పేర్కొన్న హద్దులు గలది. ఎవరికైనా కొనుగోలు చేసినా అట్టి లావాదేవీలు చట్ట ప్రకారము చెల్లనేరవు, కనుక సదరు కూలిపోయిన ఇల్లు యొక్క ఖాళీ ప్రదేశమును కొనుగోలు చేయవద్దని , ఒక వేళ ఇందుకు విరుద్ధంగా ఎవరైనా కొనుగోలు చేసినా అట్టి లావాదేవిలు చెల్లవు మరియు చట్ట ప్రకారము మా క్లయింట్ తీసుకునే చర్యలకు భద్యాత వహించవల్సి ఉంటుంది

ఇట్లు: Sd/- పిట్టల మనోహర్, అసరి శ్రీనివాస్, అడ్వకేట్స్ వేములవాడ, జి|| రాజన్న సిరిసిల్ల.సెల్: 9052827884